**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 1 మే 2025 పేజీలు : 7 వేల : 2.00

# సూపర్ కేబినెట్ భేటీ

## దేశ రక్షణ మంత్రితోపాటు త్రివిధ దళాల చీఫ్ ల సమావేశం




దేశ రక్షణ మంత్రితోపాటు త్రివిధ దళాల చీఫ్ ల సమావేశం జరిగిన 24 గంటల్లోనే 2025, సూపర్ కేబినెట్ భేటీ జరిగింది. సూపర్ కేబినెట్ అంటే మంత్రి వర్గంలోని కీలక శాఖలకు చెందిన మంత్రులు. దీనిన్ని %జజ్జూూ% అని కూడా అంటారు.. అంటే రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ అన్నమాట. ఈ సూపర్ కేబినెట్ మంత్రుల్లో.. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. రోడ్డు రవాణా శాఖ మంత్రి గడ్కరీ, వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయెల్ మాత్రమే ఉంటారు.. మోదీ అధ్యక్షతన సమావేశం అయిన సూపర్ కేబినెట్ భేటీలో.. ఇప్పుడు ఈ మంత్రులు అందరూ పాల్గొన్నారు. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత సూపర్ కేబినెట్ భేటీ కావటం ఇదే రెండోసారి మాత్రమే. 2019లో పుల్వామాలో మన సైన్యంపై టెర్రరిస్టుల దాడి తర్వాత ఓసారి జరిగింది. మళ్లీ ఆరేళ్ల తర్వాత ఇప్పుడు ఈ సూపర్ కేబినెట్ భేటీ జరుగుతుంది. పహల్గాంలో టూరిస్టులపై టెర్రరిస్టుల నరమేధం తర్వాత పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్, పాకిస్తాన్ పై యుద్ధ మేఘాలు కమ్ముకున్న సమయంలో ఈ సూపర్ కేబినెట్ భేటీ జరగటం అనేది అందరిలో ఆసక్తి రేపుతోంది. పాకిస్తాన్ పై యుద్ధం ప్రారంభిస్తే తీసుకోవాల్సిన చర్యలు ఏంటీ యుద్ధం సమయంలో ఆర్థిక, వాణిజ్యం, శాంతిభద్రతలు, రవాణా వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కీలక మంత్రులతో చర్చించారు ప్రధాని మోదీ పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో యుద్ధం చేయాల్సి వస్తే టెర్రరిస్టులను అంతం చేయటానికి యుద్ధానికి దిగితే ఎదురయ్యే సమస్యలు ఏంటీ.. ఆర్థిక వ్యవహారాలపైనా ఈ సూపర్ కేబినెట్ లో చర్చ వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి.పహల్గాంలో టెర్రరిస్టుల దాడి తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు ప్రధాని మోదీ.. భారత ఆర్మీ సైతం ఏ క్షణమైనా దాడులకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లోనే సూపర్ కేబినెట్ సీసీపిఏ దేశ అత్యున్నత రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కావటం దేశ ప్రజల్లో ఉత్కంఠ రేపుతోంది. సూపర్ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అంటే చాలు.. ఇక యుద్ధం మొదలైనట్లే.. అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని చెప్పటమే అంటున్నారు రాజకీయ వ్యవహారాల విశ్లేషకులు.

# మే డే శుభాకాంక్షలు తెలిపిన


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నేడు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రభుత్వ పాలనలో మే డే స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరించిందని పేర్కొన్నారు.కార్మికులకు గౌరవం, సమానత్వం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.అంతే కాకుండా రాష్ట్ర అభివృద్ధిలో కార్మికులే అసలైన భాగస్వాములని, వారి శ్రేయస్సు కోసమే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. నూతన పారిశ్రామిక విధానం ఉత్పత్తి, సేవారంగాల బలోపేతానికి తోడ్పడుతుందని, ప్రపంచ స్థాయిలో ప్రశంసలు పొందుతోందని చెప్పారు.

# పెద్ద శబ్దంతో పేలిన స్మార్ట్ టీవీ

## చిన్నారికి తీవ్ర గాయాలు




కేరళలో స్మార్ట్ టీవీ పేలిన ఘటన ఎదురయింది.ఇంట్లోని స్మార్ట్ టీవీ.. బాంబు పేలినట్లు పేలిపోవటంపై పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సాజిన్, ఇమ్మాన్యుయేల్ ఇద్దరూ అన్నదమ్ములు. ఇంట్లో స్మార్ట్ టీవీలో సినిమాలు చూస్తున్నారు. అకస్మాత్తుగా టీవీ నుంచి మొదట పొగ వచ్చింది. టీవీ వెనకాల నుంచి చిన్నగా మంట రవ్వలు రావటాన్ని గమనించారు పిల్లలు. దీంతో టీవీకి ఉన్న కరెంట్ స్విచ్ ఆఫ్ చేయటానికి ప్రయత్నిస్తున్న సమయంలో టీవీ ఒక్కసారిగా పేలిపోయింది. పెద్ద శబ్ధంతో స్మార్ట్ టీవీ పేలిపోయింది. ఈ ఘటనలో టీవీ కరెంట్ స్విచ్ ఆఫ్ చేయటానికి ప్రయత్నించిన 14 ఏళ్ల బాలుడు సాజిన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.ఆ వెంటనే ఇంట్లోని కుటుంబ సభ్యులు పిల్లలను సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్నారు. స్మార్ట్ టీవీ పేలటంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వాళ్లు వచ్చి మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ వల్లే స్మార్ట్ టీవీ పేలి ఉంటుందని ప్రాథమిక అంచనాకు వచ్చారు. స్మార్ట్ టీవీని పరిశీలించిన తర్వాతనే ఫైనల్ రిపోర్ట్ ఇస్తామన్నారు అగ్నిమాపక సిబ్బంది. స్మార్ట్ టీవీని కూడా పరిశీలన కోసం తీసుకెళ్లారు.స్మార్ట్ టీవీ పేలిన శబ్ధం మాత్రం చాలా ఎక్కువగా ఉందని బాంబు పేలినట్లు పేలిన శబ్ధం వచ్చిందని చుట్టుపక్కల ఇళ్ల వారు చెబుతున్నారు. గాయపడిన చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని.. కాలిన గాయాలకు చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు డాక్టర్లు.

# సింహాచలం లో ఘోర ప్రమాదం




సింహాచల స్వామివారి దర్శనం కోసం అందరిలాగే వెళ్లారు ఈ దంపతులు. భార్య భర్తలు ఇద్దరూ సాఫ్ట్వేర్ ఉద్యోగులే. తెల్లవారుజామున 2 గంటల సమయంలో రూ. 300 ప్రత్యేక దర్శనం క్యూలైన్‌లో నిల్చుని ఉన్నారు. కాసేపైతే దైవ దర్శనం అయిపోతుంది.అని ప్రశాంతంగా దేవుణ్ని తలచుకుంటూ లైన్లో నిల్చున్న వారికి విధి ఆడే నాటకం గురించి ఎలా తెలుస్తుంది. అనూహ్యంగా ఒక్క సారిగా మృత్యువు వచ్చి మీదపడినట్లుగా అక్కడున్న గోడ ఒక్కసారిగా కూలి వారిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు.ఉమామహేశ్వరరావు, శైలజ దంపతులు ఎంతో అన్యోన్యంగా ఉండేవారని, అందరితో కలివిడిగా మెలిగేవారని స్థానికులు, బంధువులు చెబుతున్నారు. ఉన్నత చదువులు చదివి, మంచి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడుతున్న సమయంలో ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. వారి స్వగ్రామమైన చంద్రంపాలెం వాసులు ఈ ఘటన తో షాక్ కు గురయ్యారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

MINISTRY OF NEW AND RENEWABLE ENERGY

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన

తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్ ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...

SOLAR HOME

కార్తీకేయ సోలార్ పవర్

సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.

ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ

కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT

TATA POWER SOLAROOF
TATA POWER SOLAROOF
TATA POWER SOLAROOF

3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది

1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-

EMI ఆప్షన్ అందుబాటులో ఉంది

SBI
Union Bank of India

Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

## పదవ తరగతి పరీక్షఫలితాలలో మండల టాపర్ గా రాజేశ్వరి



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 30** 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్ ఎస్ సి ఫలితాలను తెలంగాణా విద్యాశాఖ వెల్లడించడం జరిగింది. మండలంలోని మడూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 570 మార్కులు సాధించి రాజేశ్వరి అనే విద్యార్థిని మండల టాపర్గా నిలిచింది, రైతు కుటుంబంలో పుట్టిన రాజేశ్వరి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడంతో ఆమెను గ్రామస్తుల తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి కృష్ణవేణి అభినందించారు, మండలంలో మొత్తం 428 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 415 మంది ఉత్తీర్ణత సాధించగ 13 మంది విద్యార్థులు పరీక్షలలో ఫెయిల్ కావడంతో మండలంలో మొత్తం 96% ఉత్తీర్ణత సాధించారు, అదేవిధంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 93 శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు.మొత్తం 99 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 91మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా ఇద్దరు గైర్హాజరు కావడం జరిగింది. 500 మార్కులతో కట్టూరి సౌమ్య ప్రథమ స్థానంలో నిలువగా, ధ్యాప అనూష 493 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పుల్ల సుమలత 492 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. అదేవిధంగా తెలుగు మీడియంలో కర్రోళ్ళ అక్షయ 482 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ జ్ఞాపికలను అందజేస్తూసత్కరించారు పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులను శ్రీ దీప్లారాథోడ్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా తెలంగాణ మోడల్ పాఠశాలలో కావేరి 568 మార్కులతో పాఠశాలగా టాపర్ కాగా, వైష్ణవి 567 మార్కులతో ద్వితీయ స్థానం, సాయి తేజ 552 మార్కులతో తృతీయ స్థానం, విష్ణువర్ధన్ 571 మార్కులతో నాలుగో స్థానం, హర్షవర్ధన్ 548 మార్కులతో 5వ స్థానం సాధించారు, శాలిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 550 కో మార్పులు సాధించిన మేనక పాఠశాల టాపర్గా నిలిచింది, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మానస రేవతి 530 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలవడంతో బిందు భాయ్ 528 మార్కులతో రెండవ స్థానం సాధించింది, ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి పుష్పవినితోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు

## లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**-ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష...**

**వేములవాడ, ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
జిల్లాలో లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై జిల్లాలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని సర్వే చేశారు? ఎన్ని దరఖాస్తులు ఆన్లైన్ చేశారో హౌసింగ్ పీడీ శంకర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా మున్సిపాలిటీలు, మండలాల వారిగా లక్ష్యం మేరకు ఎంత పూర్తి చేశారో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. అర్హులైన పేదల సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, అర్హులకే అందేలా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీలు, మండలాల్లో మొత్తం 7690 దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేశారని, వీటిలో ఇప్పటిదాకా 5776 వారి వివరాలు ఆన్లైన్ చేశారని వెల్లడించారు. మిగతా వివరాలు పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించాలని సూచించారు. వచ్చే నెల 2వ తేదీన ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల వార్డుల్లో దరఖాస్తుదారు జాబితా ప్రదర్శిస్తారని, 5వ తేదీన తుది జాబితా ప్రదర్శిస్తారని కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుకలు



**-నివాళులు అర్పించిన కలెక్టర్ సందీప్ కుమార్...**

**వేములవాడ , ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
బసవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం బసవ జయంతి వేడుకలను నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, కుల సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో సత్తా చాటిన శివప్రియ



**మల్యాల. ఏప్రిల్ 30.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**
మల్యాల నూకపల్లి మోడల్ స్కూల్లో పదవ తరగతి చదివిన యాల్ల శివప్రియ బుధవారం వెలువడిన ఫలితాల్లో తన సత్తా చాటింది. 579/600 మార్కులతో మండలంలోనే టాపర్ గా నిలిచింది. ఉపాధ్యాయుల కృషితో పాటు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ మార్కులు సాధించానన్నారు. దీంతో ఆమె తల్లిదండ్రులు శ్యాంసుందర్, మమత ఆమెకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామంలోని పలువురు ఆమెను అభినందించారు. భవిష్యత్తులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా శివప్రియ తెలిపారు.

## మల్యాలలో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం



**మల్యాల. ఏప్రిల్ 30.మన వార్త ప్రతినిధి. కుందారపు రమేష్**
మల్యాల మండల పలు గ్రామాల్లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జయసింహారావు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడం గొప్ప విషయం అని, రాబోవు రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం కలుగుతుందనడానికి ఈ ఫలితాలు నిదర్శనం అన్నారు. ఓబులాపూర్, రాంపూర్, నూకపల్లి, తకలపల్లి, తాటిపల్లి, ముత్యంపేట్, బలవంతపూర్, బాలికల పాఠశాల మల్యాల, బాలుర పాఠశాల మల్యాలతో పాటు తాటిపెల్లి గురుకుల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించినట్లు ఈ సందర్భంగా ఎంఈఓ జయసింహారావు తెలిపారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ....



**-విద్యార్థులారా డ్రగ్స్ కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోండిలి..**
**-ఎస్సై తిరుపతి..**

**సైదాపూర్ ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్రలో భాగంగా ఈరోజు సైదాపూర్ మండల ఐకెపి కార్యాలయంలో పోరు యాత్ర సంసిద్ధత సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వచ్చిన సైదాపూర్ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం మా వంతుగా చట్ట పరంగా డ్రగ్స్ మాఫియాను కట్టుదిట్టం చేయడానికి అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నాము. పేద కుటుంబాలలో పుట్టిన మేము ఉన్నంత మైన చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది గౌరవంగా బతుకుతున్నాము చదువుకోవాల్సిన విద్యార్థులు యువతి,యువకులు డ్రగ్స్ కు బానిసలై వాళ్ళ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. కాబట్టి విద్యార్థులారా మంచి విద్య అవకాశాలు దగ్గర్లో ఉన్నవి చదువుకొని మీకు, మీ కుటుంబానికి మంచి పేరు తేవలసిందిగా సూచిస్తున్న డ్రగ్స్ భూతము విస్తరించి పెనుముప్పుగా తయారైంది కాబట్టి సమాజంలోని అన్ని వర్గాలు దాన్ని అరికట్ట వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము కాబట్టి అన్ని వర్గాల వారు డ్రగ్స్ నిర్మూలన పౌరుయాత్రకు సహకరించవలసిందిగా కోరుతున్నాము అని ఎస్సై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహాసిల్దార్ నాగరాజు, ఏపిఎం కుమారస్వామి,జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, జెఎసి కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఎమ్మార్పీస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, బిసి సంఘం నాయకులు వేముల జగదీష్,పోలు ప్రవీణ్ బీసీ నాయకులు, గుండారపు శ్రీనివాస్, మండల జంపయ్య జేఏసీ నాయకులు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సమ్మ్మ రజిత, సీసీలు అన్నపురం రమేష్, దేవేందర్, జమున ,పరుశరాములు, రాజేశ్వరి అన్ని గ్రామాల ఐకెపి గ్రామ అధ్యక్షులు మహిళలు పాల్గొన్నారు.

## కాజీపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి



**కాజీపేట్ ఏప్రిల్30(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం కాజీపేట డివిజన్ పరిధిలోని కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా కాజీపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతరం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట కాజీపేట్ ఏసీపీ తిరుమల్, ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్. ఐ.లు నవీన్, శివకృష్ణ, లవణ్ కుమార్ పాల్గోన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఆర్బిట్ ప్రభంజనం




**హసన్ పర్తి ఏప్రిల్ 30(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల పరిధిలో ని 66వ డివిజన్ ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించారని ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ లో ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులలో ఎం. వినీల్ రెడ్డి 581/600 హాల్ టికెట్ నెంబర్ :2512100500,టి. సంజనా రెడ్డి 580/600 హాల్ టికెట్ నెంబర్:2512101717, ఏ.విశాల్ రెడ్డి 573,ఐ.వర్షిత్ 571 మార్కులు సాధించారు. 120మంది విద్యార్థులలో90 మార్కులు కి పైగా ఇంగ్లీషులో 68,సైన్స్ లో63, మ్యాథమెటిక్స్ లో 47,సోషల్ లో 40, తెలుగులో 30 మరియు హిందీలో 14 మంది విద్యార్థినీ విద్యార్థులు సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, డైరెక్టర్ హరిక భగవాన్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు.

## రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడమే భూ భారతి లక్ష్యం...



**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రెవెన్యూ వ్యవస్థను బలోపేతానికి చేయడమే భూ భారతి లక్ష్యమని ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య హాజరయ్యారు. వీరితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చేతన్య రెడ్డి , ప్రభుత్వ అధికారులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూ భారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం , భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదారని చెప్పారు. భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ భూధాన్ , అసైన్డ్ , దేవాదాయ , భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే వాటిని రద్దు చేసేలా సిసిఎల్ఏ కి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని , ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్ముదైతే ఎమ్మార్వో , ఆర్డీవో , జేసీ , కలెక్టర్ కు అప్పీలు చేసుకొని పరిష్కరించు కోవచ్చన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగ పడుతుందన్నారు. ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు , పేదలు కోట్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు. ధరణి అన్నదమ్ములు , కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

## 2025 ఫలితలలో సుజాత విద్యానికేతన్ 100 శాతం ఫలితాలతో ప్రభంజనం



**హసన్ పర్తి ఏప్రిల్30(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ హసన్పర్తి పాఠశాల పదవ తరగతి ఫలితములలో100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి విద్యార్థినులు. కే.శివ చరణ్ 560/600 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినాడు.పదవ తరగతి రాసిన విద్యార్థులు అందరూ ఉత్తీర్ణత సాధించినారు. పదిమంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు వచ్చినవి.555 పి.దాత్రి మైత్రి, 552 వై.రితిమ, 543 పి.హాస్య ప్రగతి, 537 పి.అనీష్,533 ఏ.లక్ష్మీ చందన,527 కే.హర్షిని, 507ఎం.సిరి చైతన్య,507 ఎస్.క్రాంతి కుమార్,501 పి.వైష్ణవి మార్కులు సాధించినారు.560/600 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన శివ చరణ్ ను పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మరియు వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ అభినందించారు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పై పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగినది.

## 10వ తరగతి పరీక్షలలో పాసైన ప్రతి విద్యార్థికి కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు పాసైన ప్రతి విద్యార్థి కి కలెక్టర్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపూర్ మండలంలోని కంకణాల గూడెం ( షెరిగూడం ) కలెక్టర్ దత్తత తీసుకున్న విషయం విదితమే సదరు విద్యార్థి 10వ తరగతిలో 73 శాతం మార్కులతో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ భరత్ చంద్ర చారి కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఫోన్ ద్వారా భరత్ చంద్ర చారితో మాట్లాడారు. అన్న మాట నిలబెట్టుకున్నావు. మీ ఇంటికి వస్తా వచ్చి నీకు సన్మానం చేస్తా అన్నారు. పదవ తరగతి అనేది విద్యార్థికి మైలు రాయి లాంటిది అనేది భారత్ చంద్ర చారి నిరూపించారన్నారు. ఈ విజయ సాధనలో పాలుపంచుకున్న భరత్ చంద్ర తల్లి విజయలక్ష్మి కి కూడా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ చంద్ర చారి స్పందిస్తూ నన్ను కష్టపడి చదివేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న మా అమ్మకి , గురువులకు , ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. బుధవారం రోజు కలెక్టర్ ఛాంబర్ లో ఇంచార్జీ జిల్లా విద్యా శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డిని 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లాలో మొత్తం 8,622 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా 8,432 మంది ఉత్తీర్ణత సాధించి 97.80 శాతం శాతం నమోదయ్యారన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల సాధనలో జిల్లా 25వ స్థానంలో ఉండగా ఈ ఏడాది రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామని , జిల్లాకే గర్వకారణంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తి తో మరింత పట్టుదలతో విద్యార్థులందరు కష్టపడి చదివి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.

## ఘనంగా బసవ జయంతి ఉత్సవం...



**జహీరాబాద్, ఎప్రిల్ 30 (మన వార్తా):** జహీరాబాద్ లో విశ్వ గురువు బసవేశ్వరుడి జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణం లోని దత్తగిరి కాలనీలో ఉన్న బసవేశ్వరుడి విగ్రహానికి లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో పూలవమాల వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాణిక్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి, ఆయా రాజకీయ పార్టీల నాయకులు పలు ప్రాంతాల్లో జరిగిన బసవ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఉగ్గెలి కూడలి వద్ద ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న బసవేశ్వరుడి విగ్రహం వద్ద మహనీయుడి చిత్ర పటాన్ని ఉంచి జయంతి కార్యక్రమం జరుపుకున్నారు.

## మహాత్మ శ్రీ బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సమాజంలో ని మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంపై అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని , బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఒకరినొకరు పరస్పరం గౌరవించు కుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఉద్రిక్త వాతావరణం ఉండదని అన్నారు. బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు. వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ సమాజ చైతన్యానికి పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యామ్ సుందర్ , వివిధ కుల సంఘ నాయకులు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మ గుడి) బోర్డు మెంబర్ చెరుకూరి శేఖర్ బాబు నీఘనంగా సన్మానించిన సహచర మిత్రులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 30 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ లో శ్రీ కనకదుర్గ ఆలయ (పెద్దమ్మ గుడి)ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియామకం అయినటువంటి చెరుకూరి శేఖర్ బాబుని సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి అన్వర్. సిహెచ.వెంకటేశ్వర్లు వి. క్రిష్ణ కుమార్ జి సుధాకర్ వీ శ్రీనివాసరావు మిత్రులు మాట్లాడుతూ మీరు ఇటువంటి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం..



**-ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేవు...**

**-మంత్రులకు ఉన్నతాధికారులకు నివేదించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.రబీ ధాన్యం సేకరణపై బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాలు , నీటి పారుదల , ఆహార శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రిన్సిపల్ సెక్రెటరీ , సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు , పౌరసరఫరాలు , సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో ఐ.డి.ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు రాష్ట్ర పౌర సరఫరాలు , నీటిపారుదల శాఖ మంత్రికి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 366 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 76 వేల561 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 176.82 కోట్లకు గాను 85.66 లక్షలు చెల్లింపు చేశామని వివరించారు.వీలైతే మధ్యంతర గోదాములలో సైతం దాన్యాన్ని ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దాన్యం సేకరణ పై వివిధ వార్తా పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణమే వివరణలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. వర్షం వచ్చేందుకు అవకాశం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలనుండి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు వస్తే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే టాబ్ ఎంట్రీ చేస్తే వెంటనే మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కొంత మంది మిల్లర్లు వివిధ కారణాలతో హెచ్ ఎం.టి , ఆర్ ఎన్ ఆర్ , 1638 రకాల ధాన్యం నూకలు ఎక్కువగా అవుతున్నాయన్నని , సాకుతో సకాలంలో మిల్లుల వద్ద ధాన్యాన్ని దింపుకోవడంలేదని , అలాగే క్వింటాలకు ఐదారు కేజీల తరుగు తీస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని , మిల్లర్లు ఎట్టి పరిస్థితులలో తరుగు తీయవద్దని సూచించామన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ , కమిషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మే 15 వరకు అత్యంత ముఖ్యమైన కాలమని , ఈ సమయం మొత్తం అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలన్నారు. ఉష్ణోగ్రత లను దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాగునీరు , ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి.ఆర్.డి.ఓ. నాగిరెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ హరికృష్ణ , జిల్లా సహకార అధికారి మురళి , వ్యవసాయ శాఖ అధికారి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## హేమచంద్రపురం గ్రామపంచాయతీలో అక్రమ భూకబ్జాలు



**-చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు...**

**-కబ్జాదారులకు హద్దు అదుపు లేకుండా పోయింది...**

**-వారిని పట్టించుకునే నాధుడే లేడు అంటున్న గ్రామ ప్రజలు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 30 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. ఎక్కడ భూమి కనబడితే అక్కడ. కబ్జాదారులు వాలిపోతున్నారు. ఇదేమని ప్రశ్నించే నాధుడే లేడు. కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న. అధికారులు. మామూలు మత్తులో తూలిపోతున్న అధికారులు. ఏం చంద్రాపురం గ్రామపంచాయతీ అంటేనే. కబ్జాదారుల నిలయముగా మారింది. గత కొన్ని ఏళ్లుగా. ఈ ప్రాంతంలో కబ్జాదారులు ఎక్కువైపోయారు. ఎక్కడ ఖాళీ జాగా కనపడితే అక్కడ వాలిపోతున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ. కబ్జాదారులపై నిఘా ఉంచి. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. లేకపోతే వారి ఆగడాలు. ఎక్కువైతున్నాయి. ఫోర్జరీ సంతకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న. కబ్జాదారు. ఇలాంటి వారిపై చర్య తీసుకోకపోతే. వారి ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఆ ప్రాంతంలో నివసించే పెద్దమనుషుల ను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ వారు పబ్బం గడుపుకుంటున్నారు. ఇకనైనా రెవెన్యూ వ్యవస్థ కనులు తెరిచి. మీరు ఏ సర్వే నెంబర్లు పట్టా భూమి నైతేనేమి గవర్నమెంట్ ల్యాండ్ అయితేనేమి విచారించి. పట్టాదారులకు,అప్ప చెప్పాలని . గవర్నమెంట్ భూమైతేనే గవర్నమెంట్ స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ఈ ప్రాంతంలో గవర్నమెంట్ అసైన్మెంట్ ల్యాండ్ ఎన్ని ఎకరాలు ఉన్నది. అని సర్వే చేపించి. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిందిగా. ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. గత ఎన్నో ఏళ్లుగా. ప్రభుత్వ భూమి అయితే నేమి. ఏ భూమైనా సరే. మేము కబ్జా చేసిన. అధికార బలం మాకు ఉన్నది. మేము వాళ్ళ మనుషులము ఈ పార్టీ వాళ్ళను మేము. మా నాయకుడు చూసుకుంటాడు. అని ధీమాతో. వ్యవహరిస్తున్నారు. ఇలాంటి కబ్జాదారులను. ఈ గ్రామ పంచాయతీ నుంచి తరిమికొట్టాలని. ఆ ప్రాంత ప్రజల వాపోతున్నారు. ఇకనైనా వారిపై చర్యలు తీసుకోకపోతే. విచ్చలవిడిగా తయారవుతారు. గత కొన్ని సంవత్సరాలుగా. ఏ అధికారి కూడా పట్టించుకునే నాధుడు లేడు. కాబట్టి ఈ ప్రాంత ప్రజలు కోరుకునేది ఏమిటంటే. కబ్జాదారుల నుండి విముక్తి మాకు కలిగించండి మహా ప్రభువా అని వేడుకుంటున్నారు.

## పదవ తరగతి పరీక్షలలో యాదాద్రి జిల్లా 7వ స్థానంలో ఉంది



**-ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షల లో మన యాదాద్రి భువనగిరి జిల్లా 7 వ స్థానము సాధించడం చాలా ఆనందం కలిగించింది. 7 వ స్థానము కు రావడాని కృషిచేసిన జిల్లా విద్యాధికారికి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్. జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన 65 మంది విద్యార్థిని, విద్యార్థులకు సైకిల్ అందజేస్తామని తెలిపారు.అత్యధిక మార్కులు సాధించిన 65 మంది విద్యార్థిని, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సన్మానం చేస్తామని తెలిపారు.జిల్లాలో మంచి పలితాలు రావడానికి తీసుకున్న చర్యలు.మార్నింగ్ వేకప్ కాల్ అని ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ద్వారా కాల్ చేయటం జరిగింది. ప్రతి అధికారి ఒక విద్యార్థిని దత్తత తీసుకొని అయొక్క విద్యార్థి ఎలా చదువుతున్నాడు అని ప్రతి నిత్యం విద్యార్థితో మాట్లాడుతూ మరియు విద్యార్థికి సూచనలు చేయటం జరిగింది. ప్రతి నిత్యం జూమ్ మీటింగు ల ద్వారా మండల విద్యాశాధికారి కారులకు , ప్రధానోపాధ్యా యులకు మరియు ఉపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేయడం జరిగింది. పదవ తరగతి చదువుచున్న వెనుకబడిన విద్యార్థి ఇంటికి స్వయముగా వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడి చదువు విషయములో తగు సూచనలు ఇవ్వటం జరిగింది. పదవ తరగతి చదువుచున్న విద్యార్దిని , విద్యార్దులకు వాయిస్ మెసేజి ద్వారా సందేశము అందచేయడం.జిల్లా విద్యాశాఖాధికారికి , సిబ్బందికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్దులకు మరియు సహకరించిన ఇతర శాఖల అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.

# శ్రీ బసవేశ్వరుడి బోధనలు అనుసరణీయం

**–సర్వ మానవ హితాన్ని బోధించేది లింగాయత తత్వం...**
**– డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి ...**



**గజ్వేల్ ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
బసవేశ్వరుడి సేవలు అనుసరణీయమని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో శ్రీ బసవేశ్వర జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. మూఢనమ్మకాలను వ్యతిరేకించిన ఆయన లింగాయత ధర్మాన్ని ఆచరణలో పెట్టినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా బసవేశ్వరుడి తల్లిదండ్రులు ఆచారం సాంప్రదాయాలను ఇష్టపడగా, అందుకు భిన్నంగా ఆయన భక్తి మార్గాన్ని ఎంచుకొని శివుడే సర్వేశ్వరుడని భావిస్తూ శివతత్వాన్ని ఆచరించినట్లు స్పష్టం చేశారు. అయితే అన్నమయ్య, వేమన తదితరుల రచనలు, బోధనలలో విప్లవాత్మక మార్పులకు బసవేశ్వరుడే కారణమని తెలిపారు. వైదిక కర్మలను వ్యతిరేకించిన ఆయన సర్వ మానవ హితాన్ని బోధించే లింగాయత తత్వాన్ని విస్తృత%శీ% చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సుఖేందర్ రెడ్డి, సంఘ బాధితులు డాక్టర్ కుమారస్వామి, బాల కుమార్, అమరవాది ప్రభాకర్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, నేతలు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, సమీర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులతో రుద్ర రోషిని ఉత్తీర్ణత



**వాజేడు ఏప్రిల్ 30 మనవార్త**
వాజేడు మండలంలో జడ్పిఎచ్ఎస్ వాజేడు నాగారం పాఠశాలలో రుద్ర రోషిని అను విద్యార్థి పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలలో అత్యధికంగా 563 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. లోటపిటాల శ్రీవిజ్ఞా ఎజిఎచ్ పెద్దగొల్లగూడెం పాఠశాలలో 541మార్కులతో మండలం రెండవ స్థానంలో నిలిచింది. తోట బాను చరణ్ టిడబ్ల్యూ ఎఎచ్ఎస్ పేరూరు 511 మార్కులతో మూడవ స్థానంలో, కర్నె దీప్తి కేజిబివీ వాజేడు పాఠశాలలో 510 మార్కులలతో నాల్గవ స్థానంలో, బలుసుపాటి వర్షిణిశ్రీ జడ్పిఎచ్ఎస్ ధర్మారం పాఠశాలలో 504 మార్కులు విద్యార్థిని, విద్యార్థులు సాధించారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్- 2 ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**హనుమకొండ ఏప్రిల్ 30(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ నెంబర్ 25/2023 ద్వారా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించిన పోటీ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అధికారులు బుధవారం అందజేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో భద్రాద్రి జోన్ 4 పరిధిలో 45 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఏప్రిల్ 26వ తేదీన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను డిప్యూటీ డైరెక్టర్ ఎస్సి కులాల అభివృద్ధి శాఖ, డిడి వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, డిడి గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు పరిశీలన చేశారు. జిల్లా కలెక్టర్ హనుమకొండ నోడల్ అథారిటీ భద్రాద్రి జోన్-4 చే టీజీపీఎస్సీ ద్వారా ఎంపిక కాబడిన అభ్యర్థులందరికీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శంకరంపేట తహసిల్దార్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలు



**చిన్న శంకరం పేట (మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 30** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి...



**–నాణ్యమైన విద్యను భోధించి..బడిబాట లా డ్రైవ్ చేపట్టాలి...**
**–అంగన్ వాడి సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి...**
**–సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. బుధవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో ని మహిళాశిశు సంక్షేమ శాఖను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి కొండాపురం నర్సింహారావు ఆధ్వర్యంలో పదవి విరమణ చెందుతున్న ఐ.సి.డి.ఎస్. ఉద్యోగులైన ఏసీడీపీఓ కె.రమ , సూపర్వైజర్ డి.ఊర్మిళ లను కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానిస్తూ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి నిరుపేదల పిల్లల సంక్షేమం కోసం అంగన్ వాడి కేంద్రాలకు రూపకల్పన చేసిందని , పరిపూర్ణ వంతమైన ఆరోగ్యాన్ని అందించాలనే దృఢమైన సంకల్పంతో అంగన్ వాడి కేంద్రాలను నిర్మిస్తున్నదని , సంక్షేమ ఫలితాలు రాబట్టేందుకు , సత్ఫలితాలను అందించేందుకు శాఖ సిబ్బంది బాధ్యత తో పనిచేయాలన్నారు. అంగన్ వాడిలను బలోపేతం చేయడమే కాకుండా పునఃర్జీవనం కల్పిస్తూ చిన్నారుల సంఖ్య పెంచేందుకు విద్యతో పాటు ప్రేమ ఆప్యాయతలు పంచుతూ ఆకట్టుకొని , నిర్విరామంగా అంకిత భావంతో పనిచేయాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలు చిన్నారుల ఆటపాటలతో విద్యలో రాణించాలన్నారు.

# తెలంగాణలో అమలు చేస్తున్న భూభారతి చట్టం దేశంలోనే ఒక రోల్ మోడల్




**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర ప్రభుత్వం ఏ పని చేసిన పేద ప్రజలకు ఉపయోగపడాలనే కోణంలోనే ప్రభుత్వం యోచిస్తుందన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూ వివాద రహిత గ్రామాలుగా నిలుస్తాయని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. బుధవారం రోజు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూభారతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో భూ సమస్యలు పరిష్కారం కాకపోగా , కొత్తవి ఎదురయ్యాయని , భూ భారతి చట్టం ద్వారా ఆ సమస్యలన్నీ తీరుతాయన్నారు. ధరణి లోపాలకు భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు చెక్ పెడతామన్నారు. ధరణిలో తప్పుడుగా నమోదైన వివరాలను సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించిందని , నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్ , మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగు తుందన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు పెట్టి రెవెన్యూ అధికారులు సులభతరంగా భూ సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం (భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని , ఇక పై భూ సమస్యలు ఉండవని అన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి అపీల్ వ్యవస్థ భూభారతి చట్టం లో ఉందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) ద్వారా రికార్డుల సవరణకు అవకాశం ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యలకు ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని , నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని , భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని , రెవెన్యూ శాఖ సిబ్బంది ఇక పై రైతుల భూ సమస్యలు సులభతరంగా మీ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే ఆర్డీఓ , కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని , కలెక్టర్ స్థాయిలో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించు కోవచ్చు అన్నారు . పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలని , ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో మీ తరుపున న్యాయం జరిగేలా వాదిస్తారని దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నది. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని , భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , ఆర్డీవో కృష్ణ రెడ్డి , సంబందిత అధికారులు , ప్రజాప్రతినిధులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా సాంస్కృతికోత్సవ వేడుకలు..




**జమ్మికుంట, ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీ.జి కళాశాలలో బుధవారం కళాశాల సాంస్కృతికోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యాసంవత్సరం 2024-25 ముగింపును పురస్కరించుకొని కళాశాల సాంస్కృతికోత్సవవేడుకలను నిర్వహించారు. విద్యార్థులు తమ ఆట, పాటలతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి తమ లక్ష్యాలను సాధించాలన్నారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. శ్రమయే ధరిత్రి అనేవిధంగా శ్రమించినప్పుడే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతామన్నారు. తృతీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే సంవత్సరంలో పీ.జి , బీ.ఈడి వంటి ఉన్నత కోర్సులు చదవాలన్నారు. అలాగే అర్హత ఉన్న ఉద్యోగాల కోసం పోటీపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, డా. రాజేంద్రం, డా. గణేష్, డా.శ్యామల, డా. మాధవి, కిరణ్ కుమార్, ఉమాకిరణ్, రాజకుమార్, మమత, డా. రవి, ఎల్. రవిందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, రవి ప్రకాశ్ రావు, డా. శ్రీనివాష్, కె. శ్రీనివాస్, రమేష్, ప్రశాంత్, సాయికుమార్, శ్రీకాంత్, అరుణ్ రాజ్, అనూష, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి



**–కొనుగోలు కేంద్రంలో రైతులకు , హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం గ్రామంలో గల పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరా రెడ్డి బుధవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీలు లేదని , దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకోవద్దని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని , అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్షరు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి




**-ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు...**

**-ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, మంత్రి తుమ్మల...**

**ములుగు ఏప్రిల్ 30 మనవార్త**

యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని,రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లయిస్ రా%శీ%పతి, డిసిఓ సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు



**-సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్...**

**-భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీసీఎల్ కమీషనర్...**

**ములుగు ఏప్రిల్ 30 మనవార్త**

రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి భూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి సిసిఎల్ఏ కమీషనర్,భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై పైలెట్ మండలాలు ఉన్న 4 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ములుగు జిల్లా రెవిన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి కిరణ్ ప్రకాష్, ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకొని, రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని అన్నారు.పైలట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు. సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించి పూర్తి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్ మండలంలో ఉన్న 09 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. సర్వే నెంబర్ సమస్యలు, విస్తీర్ణ సమస్యలు, సాదా బైనామ దరఖాస్తులు మొదలగు వివిధ రకాల భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తహసీల్దార్లు విజయ భాస్కర్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్ మన్నన్



**చిన్న శంకరంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 30**

చిన్న శంకరంపేట మండలంలోని మాదూర్, గవ్వల పల్లి, సంగాయపల్లి, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని తాగునీటినీ అందుబాటులో ఉంచాలని ఆయన నిర్వాహకులు సూచించారు, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని రైతులకు ఇబ్బందులు కలవకూడదనే ఉద్దేశంతో అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన రైతులకు సూచించారు,

# భువనగిరి గంజ్ మార్కెట్ యార్డ్ నందు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు




**-హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి.**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి గంజ్ మార్కెట్ యార్డ్ నందు బుధవారం రోజు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంత రావు , ఆర్డీవో క్రిష్టా రెడ్డి , అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి , ఎమ్మార్వో అంజిరెడ్డి , అధికారులు , నాయకులు , మహిళలు రైతులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బందులు అనుభవించారని , భూ భారతి చట్టంతో ప్రతి భూ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామాలకు రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిశ్కరిస్తారని అన్నారు. పేద రైతుల కన్నీళ్లను తుడిచే ఉద్దేశంతో డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి వర్గాన్ని ప్రారంభించిందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను నిల బెట్టుకుంటూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని , వారు చేసిన భాకీలకు అసలు , వడ్డీలు కడుతూనే ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. రైతులు రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని , రైతు భరోసా ఇస్తున్నామని , సన్నాలకు రూ. 500 బోనస్ , ఇందిరమ్మ ఇండ్లు , రూ. 500 సిలిండర్ రాయితీ , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 40 శాతం మెస్ చార్జీలు పెంపు , సమీకృత గురుకుల పాఠశాలలు , రేషన్ షాపు ద్వారా పేదలకు సన్న బియ్యం , పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ , రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలు , రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు..ఇలా ఎన్నో అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రథమ స్థానం సాధించిన ఇల్లంతకుంట పాఠశాల..




**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, ఏప్రిల్ 30 ( మన వార్త ప్రతినిధి):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి విద్యార్థుల ఫలితాలలో ఇళ్ళందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులకు గాను 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మరియు 524 మార్కులతో ఇల్లందకుంట మండలంలో ఓ.గణేష్ ఇల్లందకుంట మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. ప్రథమ స్థానం సాయించిన గణేష్ తోపాటు ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే జయప్రకాష్ మాట్లాడుతూ మా పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట ఉపాధ్యాయులు అందరు సమిష్టితో ఒక క్రమబద్ధమైనటువంటి ప్రణాళికతో ఉదయము మరియు సాయంత్రము స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరిగిందని చెప్పారు. అలాగే విద్యార్థులందరూ కూడా చాలా చక్కగా శ్రద్ధగా విద్యను అభ్యసించి ఈ విజయాన్ని సాధించారని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు సిహెచ్. వేణు మాట్లాడుతూ ఈ సంవత్సరం 2024 -25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు 100 శాతం సాధించి ఇల్లంతకుంట మండలంలో ఓ. గణేష్ 524 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానాన్ని సాధించారని తెలిపారు.మా పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మరియు అధునాతనమైనటువంటి డిజిటల్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్స్, సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్ ,అలాగే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకించి ఉదయము మరియు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా మరియు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం కృషితో ఈ మండల ప్రథమ స్థానం మరియు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు,కే. సత్యం, డి. పరమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.జమున తెలిపారు.చొప్పరి తేజస్విని 527,చొప్పరి రసన్య 513,మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు.పది పరీక్షలకు 8 మంది విద్యార్థులు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు పాఠశాల ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కుద్దూస్,ప్రవీణ్ కుమార్,నరసయ్య,కవిత,శ్రీదేవి,రమాదేవి పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి..రైతుల పాలిటి పెన్నిధి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూ భారతి చట్టం ద్వారా భూముల హక్కులు , రికార్డులు భద్రంగా , నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు భువనగిరి పట్టణ కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూభారతి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్య ఉన్న రైతులు ఇక ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రెవెన్యూ అధికారులు తమ దగ్గరకు వచ్చి భూ సమస్యలు లేకుండా చూస్తారని , ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు , ఇతర నిపుణులతో చర్చించి భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని , ఇక పై భూ సమస్య ఉండవని అన్నారు. భూభారతి చట్టంపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండంచల అపీల్ వ్యవస్థ భూభారతి చట్టం లో ఉందన్నారు . భూ సమస్యల పరిష్కారానికి వీలుగా తహసిల్దార్ స్థాయి నుంచి సీసీఎల్ఏ వరకు భూ సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రతి రైతుకు అర్థమయ్యే విధంగా సెక్షన్ల వారీగా భూభారతి చట్టాన్ని రైతులకు అవగాహన కల్పించారు. మీ గ్రామాలలో అవగాహన లేని రైతులకు భూభారతి చట్టం వల్ల కలిగే లాభాలను అవగాహన కల్పించి భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కరించి,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేజ్ చిస్తీ , భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు , టి జి ఓ సంఘం రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి , ఆర్డీవో కృష్ణ రెడ్డి , సంబందిత అధికారులు , ప్రజాప్రతినిధులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ , ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ వ్యక్తిగత సహాయకుడు సాయి కృష్ణా సాయి శ్రీ ల వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటి సమస్యను పరిష్కరించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 30**



మెదక్ జిల్లా చేగుంట మండలం వడియరం గ్రామంలోని 8వ వార్డు దుర్గమ్మ కాలనీలోని నీటి సమస్య ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయి కుమార్ గౌడ్ ద్వారా దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,కి తెలపగా వెంటనే స్పందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి విజయ్ పాల్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు నీటి సమస్య ను పరిష్కరించినదుకు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదలకు అండగా ఉంటున్న సంద్రుగు శ్రీకాంత్,పేదింటి ఆడపడుచు పెళ్లికి బియ్యం అందజేత



**చేగుంట.(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 30**
మెదక్ జిల్లా చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు చేగుంట కాంగ్రెస్ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌదరి శ్రీనివాస్, మల్లేష్,చంద్రం, రమేష్,సాయి, స్వామి,బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు చిమ్మన గొట్టు శ్రీనివాస్ వంతడుపుల గ్రామంలో ప్రజలకు తాగునీటి కొరకు వాటర్ ప్లాంట్ కోసం గత నెల రోజుల క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేయడం వలన వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్ కు సంబంధించిన పరికరాలను పంపించడం వలన బుధవారం రోజున వంతడుపుల గ్రామంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ వారి ఆదేశాల మేరకు సామ బాల్ రెడ్డి వారి కృషితో,చిమ్మన కొట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వేసవికాలంలో వారి దాహం తీర్చడం కొరకు మంచినీటి సౌకర్యం కల్పించిన బండి సంజయ్ కు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,కొత్త శ్రీనివాస్ రెడ్డి,కాట్నపల్లి రవి,మిట్టపల్లి మధు,పందు నరేష్,సామ సంతోష్,గుంటి మహేష్,కొమ్ముల భూపతిరెడ్డి,దుర్మట్ల కనకయ్య,సింగిరెడ్డి చంద్రారెడ్డి,సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి,ఉప్పరపల్లి లక్ష్మణ్,పిన్ని కాశి అనిల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




**హనుమకొండ ఏప్రిల్ 30(మనవార్త ప్రతినిధి)**: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అన్నారు, బుధవారం రోజున అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రసిద్ధ వేయి స్థంభాల దేవాలయంలో షేర్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి పాల్గొని మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ఉన్న ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహకరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు. రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు, వేయి స్థంభాల దేవాలయం ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం అర్చక సమాఖ్యతో పాటు పురోహితులు అనేక విధాలుగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని,ఆ దిశలో కృషి చేయుటకు దేవాదాయ శాఖ దృష్టికి తీసుకువెళ్తానని, అక్షయ తృతీయ సందర్భంగా పెళ్ళిళ్ళు పెద్ద మొత్తంలో జరిగే అవకాశం ఉన్నందున ఇలాంటి అవగాహన కార్యక్రమం ద్వారా కొంతవరకైనా మార్పు వస్తుందని తెలిపారు. షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బి జ్ఞానేశ్వరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని పురోహితులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ సిడిపీవో ఎం విశ్వజ, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ కె రజిత, షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జమున, ఈ చామంతి, బి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## చేగుంట మండల టాపర్గా 570 మార్కులతో శ్రీనిధి



**చేగుంట (మన వార్త ప్రతినిధి నరేందర్)** ఏప్రిల్ 30 చేగుంట మండలంలో మొత్తం 733 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా నేడు వెలువడిన పదవ తరగతి ఫలితాలలో 730 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు, వారిలో చేగుంట తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థిని శ్రీనిధి 570 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలబడింది, చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొటారి శ్వేత 564 మార్కులు సాధించి పాఠశాల లో ప్రథమ స్థానం చేసుకుంది, మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులైన విద్యార్థులను మండల విద్యాధికారి నీరజ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు

## ఘనంగా బసవేశ్వర జయంతి ఉత్సవ ర్యాలీ



**జహీరాబాద్, ఎప్రిల్ 30 (మన వార్తా):** విశ్వ గురువు బసవేశ్వరుడి జయంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ శివలింగం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగయత్ సమాజ్ సభ్యులు, బసవేశ్వరుడి అభిమానులు పాల్గొన్నారు. ర్యాలీ బసవ మంటపం నుండి భవాని మందిర్ వరకు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

## పది ఫలితాల్లో కేరళ పాఠశాల విద్యార్థుల ప్రతిభ..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కుమార్ తెలిపారు. ఎర్రం సాత్విక్ 577 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం,వేములవాడ జ్యోతి 575 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. పది పరీక్షలకు 25 విద్యార్థులు వ్రాయగా వారిలో 21 మందికి 500 పైగా మార్కులు సాధించారు. కాగా ప్రతిభ చాటిన విద్యార్థులను మరియు బోధన సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ రెడ్డి, బాలకృష్ణ,ఘని బిజూ,రేణుక,మహేందర్,నయనా లతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్




**వేములవాడ ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ: పదవ తరగతి ఫలితాల్లో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అత్యధిక మార్కులు గాను జి.మాధురి 539, బి.స్మితిల 536, జి.మోక్షిత్ 525, మనహాళ్ 523, ఎల్. అరవింద్ 517, వై.అనుశ్రీ 506, కే. అలేఖ్య 500 మార్కులు సాధించారు దాదాపు 500 మార్కులు పైగా ఏడుగురు విద్యార్థులు సాధించడం జరిగింది మిగతా విద్యార్థులు అందరూ మొదటి క్లాసులో ఉత్తీర్ణం కావడం జరిగిందని 100% ఉత్తీర్ణత సాధించామని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా తెలియజేశారు 500 మార్కులు పైగా సాధించిన విద్యార్థులకు, ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు కరస్పాండెంట్ నరాల దేవేందర్ అభినందనలు తెలియజేశారు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ యాజమాన్యం క్రాకర్స్ కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి ఉత్తీర్ణత పొందిన పదవ తరగతి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

## ఉచిత వేసవి క్రీడా శిబిరం..



**-స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు..**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడా శాఖ వారి సౌజన్యంతో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో 14,సంవత్సరాల లోపు గల బాల బాలికలకు వాలీబాల్,కబడ్డీ,క్రికెట్,అథ్లెటిక్స్ ఆటలకు మే 2వ తేదీ నుండి మే 31వరకు వ్యవసాయ మార్కెట్ పక్కన గల మైదానంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయింత్రం 5గంటల నుండి ఏడు గంటల వరకు ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించబడుతుంది. కావున ఔత్సాహికులు ఇట్టి సదావకాశాన్ని ఉపయోగించుకోగలరు. వివరాలకు మామిడి రాజు 9440445922డి శివరామ్ 9985796519 పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

## మలక్ పేట సర్కిల్ ఎస్బిఐ ఆఫీసర్స్ కాలనీ లో భారీ అక్రమ నిర్మాణం




**-డబుల్ పర్మిషన్ తో ఆరు అంతస్తుల అక్రమ నిర్మాణం...**
**-మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు...**
**-పెద్ద మొత్తంలో ముడుపులు అందిస్తున్న అక్రమ నిర్మాణదారుడు...**
**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 30, మనవార్త.**
మలక్ పేట సర్కిల్ లోని ఎస్బిఐ ఆఫీసర్స్ కాలనీలో అధికారుల అండతో రెండు అనుమతులతో కలిపి ఒకే అక్రమ నిర్మాణం యాదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అనుమతులు జి ప్లస్ టు ఉండగా అధికారుల అండ మెండుగా ఉండడంతో సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్ఛగా 6 అంతస్తులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మిస్తున్నాడు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు నుంచి అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు. టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## పది ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఘన విజయం



**జమ్మికుంట, ఏప్రిల్ 30 ( మన వార్త ప్రతినిధి):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో జమ్మికుంట మండల వ్యక్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మండల వ్యాప్తంగా 361 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 346 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి హేమలత ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని కోరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గురవేణ స్పందన 600 మార్కులకుగాను 557 మార్కులు సాధించి మండల ప్రధాన స్థానం సాధించి విజయ ఢంకా మోగించినట్లు తెలిపారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో జే ఆశ్లేష 546 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఐదు పాఠశాలలో 100 కి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎం ఇ ఓ అభినందనలు తెలిపారు. ఆయా పాఠశాలల అధ్యాపక సిబ్బంది విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎం ఇ ఓ కృతజ్ఞతలు తెలిపారు.

## స్మశాన వాటిక దారి స్థలము కాపాడాలని ఆమరణ దీక్ష విరమింపజేసిన అధికారులు




**జమ్మికుంట, ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోగల 8వ వార్డులోని సర్వే నంబర్ 7932, 79 లో గల స్మశాన వాటిక దారి స్థలము కబ్జాకు గురైదని సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. రెవెన్యూ మరియు పోలీసుల హామీతో దీక్ష విరమణ చేశారు. సామాజిక కార్యకర్త షేక్ సాబీర్ అలీ, పోడేటి రామస్వామి, కొండ్లె పాపయ్య, మంద సాంబయ్య, పరిమెల కిషోర్ , మరియు వివిధ సామాజిక, ఉద్యమ, కుల సంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిలివేరు శ్రీకాంత్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఎం.పీ.ఆర్ గార్డెన్ సమీపాన ఉన్న హిందూ స్మశాన వాటికకు సంబంధించి ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించే లక్షలాది రూపాయల విలువైన దారిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసిన స్థలాన్ని కాపాడే ప్రయత్నంలో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినను సంబంధిత సమస్య విషయంలో ఎలాంటి చర్యలు లేకపోవడంతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని అన్నారు. దీక్ష విషయమై జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం స్థానిక తహసిల్దార్ జి. రమేష్ బాబు మరియు స్థానిక పట్టణ సి.ఐ వరంగంటి రవి లు తమ సిబ్బందితో దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంబంధిత సమస్యను రెండు రోజుల్లో పరిష్కరిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ దీక్షను విరమింప చేయటం. ఈ సందర్భంగా దీక్షకు సంఘీభావం తెలియజేయడానికి వచ్చిన వారితో కలిసి సిలివేరు శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ అధికారులు ఇచ్చిన హామీ మేరకు నిర్ణిత సమయంలో కబ్జాదారుల నుండి దారి స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటూ ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సంబంధిత కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపట్టని లేని యెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ దీక్షకు పుణుకుంటానని తెలిపారు.

## పేద ముస్లింలకు న్యాయం జరగాలనే వక్ఫ్ చట్ట సవరణ




**-భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్..**

**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో వక్ఫ్ చట్ట సవరణ-2025 కు సంబంధించిన కార్యశాల బుధవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ చట్ట సవరణ-2025 ముస్లిం పేదల సంక్షేమం కొరకే తీసుకురావడం జరిగిందని అన్నారు. వక్ఫ్ బోర్డు ఇప్పటివరకు ముస్లిం పెత్తందారుల చేతుల్లో ఉన్నదని, లక్షల ఆస్తుల నుండి వేలకోట్ల రూపాయల ఆదాయాన్ని కొన్ని ముస్లిం కుటుంబాలు మాత్రమే అనుభవిస్తున్నాయని అని అన్నారు. దేశంలో లక్షల కొద్ది పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తుల ఆదాయం దక్కకుండా కొంతమంది పెత్తందారులు స్వాహా చేశారని అన్నారు. వక్ఫ్ బోర్డు రాజ్యాంగబద్ధం చేయడం ద్వారా వక్ఫ్ ఆస్తులు,వక్ఫ్ ఆదాయం సంబంధించిన పారదర్శకత వస్తుందని అన్నారు. ఇట్టి ఆస్తులను,ఆదాయాన్ని పేద ముస్లింలకు అందించే విధంగానే కేంద్రం చట్ట సవరణ చేయడం జరిగిందని అన్నారు. పేద ముస్లింల న్యాయం కోసమే చట్ట సవరణ జరిగిందని అన్నారు. కానీ ప్రతిపక్షాలు చట్ట సవరణపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో ట్రిపుల్ తలక్ సంబంధించిన చట్టం ద్వారా మహిళలకు న్యాయం జరిగిందని అన్నారు. నేడు వక్ఫ్ చట్టం పేద ముస్లింల న్యాయం కోసం అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,జిల్లా నాయకులు కొలనూరు ముత్తక్క,మామిడి హరీష్,మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మండల నాయకులు పొన్నం కృష్ణ పాల్గొన్నారు.

## తండ్రి పేరు నిలబెట్టిన తనయుడు...




**జమ్మికుంట: ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి):** తండ్రి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కాగా, తన తండ్రి బాధలు, తన తండ్రిని గర్వించే విధంగా తన తనయుడు కష్టించి, చదువును ఇష్టపడి ఎన్నో ఒడిదుడుకుల నడుమ తండ్రి పేరును ఒక అంగుళం పెంచిన తనయుడు గదా.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో చోటు చేసుకుంది. జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో గత 25 సంవత్సరాలుగా చాలిచాలని వేతనంతో జీవిస్తున్న తన తండ్రి బాధను, తన బాధగా గుర్తించి సోహెల్ పదోవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 570 మార్కులు సాధించడం పట్ల మున్సిపల్ కార్యాలయ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తో పాటు తాజా మాజీ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ నేత ప్రణవ్ లు విద్యార్థి తండ్రి పాషను అభినందించారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికల ఉన్నత పాఠశాల



**హుజురాబాద్, ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల సంఖ్య 25 ఉండగా 25 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులలో మంతెన వర్షిని పదో తరగతి లో 600 గాను 524 మార్కులు సాధించింది. వర్షిని తండ్రి మధ్య తరగతి కుటుంబానికి చెందినవాడు. అతడు కట్టే మిషన్ లో పనిచేస్తూ తన పిల్లలను పోషిస్తూ చదివిస్తున్నాడు. తల్లి కళ్యాణి గృహిణి. పాఠశాల టాపర్ గా నిలిచిన వర్షిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోరగాల తిరుమల, ఉపాధ్యాయులు అభినందించారు. వర్షిని మాట్లాడుతూ ఇంటర్ లో బైపిసిలో చేరి డాక్టర్ కావాలన్నది తన జీవిత లక్ష్యం అని, డాక్టర్ అయి ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.

## పౌర హక్కులపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 30 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని బుధవారం రోజున నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ మెంబర్ ఓరగంటి ఆనంద్ హాజరై రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని,భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారన్నారు. కుల మత,వర్ణబేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ఐక్యమత్యం,సోదరి భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫారుఖ్,ఎంపిడిఓ శశికళ,ఆర్ఐ,ఏఎస్ఐ ఫసీదుద్దిన్,ఏఇఓ అర్చన,పంచాయితీ కార్యదర్శి అనిల్,ఏమ్మార్పిఎస్ నాయకులు గుండ్రేటి రాజు,అంబేద్కర్ సంఘాల సీనియర్ నాయకులు బట్టు శ్రీనివాస్,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


## ఆరోగ్యంగా ఉండటానికి ఓపెన్ జిమ్ము ఎంతో అవసరం



**-హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 30, మనవార్త.** హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రపస్త కాలనీ ఫేస్1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ సుజాత నాయక్ బుధవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం సాయంకాలం వేళలో యువకులు,వృద్ధులకు ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఉద్యానవనంను పరిశీలించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరి యోగేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగభూషణం, రామ్ రెడ్డి,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యోదయా పాఠశాల విజయ దుందుభి




**జమ్మికుంట, ఏప్రిల్ 30( మన వార్త ప్రతినిధి):** బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో పట్టణంలోని విద్యోదాయ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యెబుసి ఆర్యన్ కౌశిక్ ఒక ప్రకటనలో తెలిపారు. పి. ఈశ్వర ప్రసాద్ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 550 మార్కులకు పైగా 12 మంది విద్యార్థులు,500 మార్కులకు పైగా 42 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులకు విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.